# త్యాగానికి ప్రతీక మొహర్రం

- పీర్ల ఊరేగింపుతో బలిదానాలను స్మరించుకొన్న భక్తులు
- పలు ప్రాంతాల్లో షర్బత్ పంపిణీ


ఎస్పార్టీనగర్ వద్ద షర్బత్ అందజేస్తున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను, మైనార్టీ సోదరులు


శంషాబాద్ మండలం కేబీదొడ్డిలో పీర్ల ఊరేగింపులో పాల్గొన్న ప్రజలు

హిమాయత్‌నగర్, జూలై 17: త్యాగానికి ప్రతీకగా మొహర్రం నిలుస్తోందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి.విజయారెడ్డి అన్నారు. పండుగ సందర్భంగా హిమాయత్‌నగర్ ఫరీద్‌బస్తీలో ఏర్పాటు చేసిన పీర్లను బుధవారం ఆమె దర్శించుకున్నారు. విజయారెడ్డి మాట్లాడుతూ విశ్వాసం, నమ్మకం కోసం మహ్మద్ ప్రవక్త మనుమడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ చేసిన బలిదానాన్ని గుర్తు చేసుకోవడమే మొహర్రం ప్రత్యేకత అని అన్నారు. మానవతావాదాన్ని ప్రతిబింబించే మొహర్రంలో గొప్పతనం దాగి ఉందని తెలిపారు.

### అలయ్‌బలయ్ తీసుకొని..

శంషాబాద్ రూరల్: శంషాబాద్ మండలంలోని కేబీదొడ్డి, సుల్తాన్‌పల్లి, కాచారం, తొండుపల్లి, ఊటుపల్లి, పాలమాకుల, పెద్దషాపూర్, జూకల్, ముచ్చింతల్, పెద్దతూప్ర, చిన్నగోల్కొండ, హమీదుల్లానగర్, మల్కారం, రామంజాపూర్ గ్రామాల్లో మొహర్రం నిర్వహించారు. పీర్ల ఊరేగింపుతో మొయినాబాద్ మండలం అమ్డాపూర్‌లోని పీర్లు, కేబీదొడ్డికి వచ్చి అలయ్‌బలయ్ తీసుకొని తిరిగి వెళ్లిపోయాయి. సుల్తాన్‌పల్లిలో మొహర్రం వేడుకలు నిర్వహించారు. శంషాబాద్ మున్సిపాలిటీ సిద్ధాంతికాలనీ, పాత శంషాబాద్‌లో పీర్ల ఊరేగింపు నిర్వహించారు.

### మత సామరస్యాన్ని చాటిన మొహర్రం

ఎర్రగడ్డ: బోరబండలో జరిగిన మొహర్రం మత సామరస్యాన్ని చాటింది. ఎస్పార్టీనగర్ మార్కెట్ మీదుగా జరిగిన ఊరేగింపులో ముస్లింలతో పాటు హిందువులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను ఎస్పార్టీనగర్ వద్ద ముస్లింలు ఘనంగా సన్మానించారు. పండుగ ఏదైనా మతాలకు అతీతంగా జరుపుకోవటం బోరబండ ప్రత్యేకత అని ఎమ్మెల్యే అన్నారు. వేడుకల్లో డివిజన్ అధ్యక్షుడు కృష్ణమోహన్, విజయకుమార్, మైనార్టీ విభాగం అధ్యక్షుడు సర్దార్, ఖలీల్, అబ్బు, ఇర్ఫాన్, జేఎల్ మేరీ, అజేయ, రమేశ్ పాల్గొన్నారు.

### శ్రీనగర్‌కాలనీలో షర్బత్ పంపిణీ

వెంగళరావునగర్: మొహర్రం పండుగ సందర్భంగా శ్రీనగర్‌కాలనీ డివిజన్‌లో బుధవారం బీఆర్‌ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పాల్గొని షర్బత్ పంపిణీ చేపట్టారు. కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ అప్పుఖాన్, తన్నూఖాన్, మధు, శ్రీనివాస్, అభినాష్, బీఆర్‌ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.


ఫరీద్‌బస్తీలో పీర్లను దర్శించుకున్న కార్పొరేటర్ విజయారెడ్డి


రహ్మత్‌నగర్ డివిజన్ ఇందిరానగర్‌లో కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, ముస్లిం సోదరులు

## వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 17: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్, ఎంబీఏ ఈవినింగ్, ఎంబీఏ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

## రీవాల్యుయేషన్‌కు దరఖాస్తుల స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ కోర్సుల పరీక్షా ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ మొదటి, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామన్నారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను మూడు వారాల తరువాత సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. ఈ ఫలితాలపై రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.700 చొప్పున చెల్లించి, ఈ నెల 23లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. రూ.200 అపరాధ రుసుముతో 24 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈ నెల 30లోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని పేర్కొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయం


సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ మైలారం నాగపూర్ణ, తదితరులు

మణికొండ, జూలై 17: ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని నార్సింగి మున్సిపాలిటీ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణశ్రీనివాస్ పేర్కొన్నారు. మంచిరేవుల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రూ.50 లక్షలు, రూ.10 లక్షలతో సీసీ రోడ్డు పనులను స్థానిక కౌన్సిలర్ లంకల పద్మ వీరరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు దశలవారీగా పరిష్కరిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా కొంత కాలంగా నెలకొన్న రోడ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు నిధులను మంజూరు చేయించామన్నారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజల సౌకర్యార్థం ఉపయోగానికి తీసుకువస్తామన్నారు. అభివృద్ధి పనుల్లో ఎలాంటి అలసత్వం ప్రదర్శించినా ఉపేక్షించమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీరాములు, మాజీ వార్డు సభ్యులు లక్ష్మణ్, రవి, శ్రీనివాస్, యూత్ సభ్యులు థామస్, శశిధర్‌రెడ్డి, కిరణ్, ప్రశాంత్‌రెడ్డి, రాజుగౌడ్, జయరాజు, ప్రశాంత్‌రెడ్డి, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా ఫీవర్ సర్వే


జ్వర సర్వే చేస్తున్న వైద్య సిబ్బంది

జూబ్లీహిల్స్, జూలై 17: సీజనల్ వ్యాధులపై వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఫీవర్ సర్వే చేపడుతున్నారు. అమీర్‌పేట్, శ్రీరాంనగర్ క్లస్టర్ల ఆధ్వర్యంలో ఏఎన్‌ఎం, ఆశా వర్కర్లు ఇంటింటికీ సర్వే చేస్తున్నారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నమోదవుతున్న ఫీవర్ కేసులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపడుతున్నారు. జూబ్లీహిల్స్ సర్కిల్ నందినగర్‌లో డెంగీ పాజిటివ్ కేసులు నమోదవడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. అయితే అవి మైగ్రేషన్ కేసులని, సంబంధిత వ్యక్తులు తమ రాష్ట్రాలకు వెళ్లిపోయారని అధికారులు తెలిపారు. దీంతో ఎంటమాలజీ అధికారులు నందినగర్, గౌరీశంకర్‌నగర్‌లలో డెంగీ స్ప్రే ఆపరేషన్ చేపట్టారు.



# సాటే జయంతిని అధికారికంగా నిర్వహించాలి

ఖైరతాబాద్, జూలై 17: మాంగ్ ప్రజల ఆరాధ్యుడు సామ్రాట్ అన్నాబావు సాటే జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఎస్సీ ఉప కులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు బైరి వెంకటేశం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మంత్రి సీతక్కను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. బలహీనవర్గాలను చైతన్యం చేసేందుకు తన జీవితాన్ని సాటే త్యాగం చేశారని వివరించారు.

# భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి పూజలు


అమ్మపల్లి ఆలయంలో స్వామివారి పల్లకి సేవలో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ తన్వి దంపతులు


టీఎన్జీవోస్‌కాలనీలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజల్లో భక్తులు

మైలార్‌దేవ్‌పల్లి, జూలై 17: భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశ పూజలు బుధవారం ఘనంగా జరిగాయి. భక్తులు పూజలు నిర్వహించి మొక్కులను చెల్లించుకున్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ టీఎన్‌జీవోఎస్‌కాలనీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు వైభవంగా జరిగాయి. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

### అమ్మపల్లి ఆలయంలో వైభవంగా పూజలు...

శంషాబాద్ రూరల్: శంషాబాద్ మండలం నర్కూడ అమ్మపల్లి ఆలయంలో మాజీ జడ్పీటీసీ నీరటి తన్విరాజు దంపతులు పూజలు చేశారు. స్వామివారికి అభిషేకం, పల్లకి సేవ కార్యక్రమాలు నిర్వహించారు.

### జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో పూజలు...

జూబ్లీహిల్స్: తొలి ఏకాదశి పురస్కరించుకొని బుధవారం పూజలు నిర్వహించారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ప్రాంతాల్లో ఆలయాలు భక్తులతో నిండిపోయాయి. పూజల అనంతరం అన్న ప్రసాదం పంపిణీ చేశారు.


ఎంబీసీ చైర్మన్‌గా నియమితులైన జైపాల్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ సీఎన్ రెడ్డి

\- జూబ్లీహిల్స్

# దేశ వ్యాప్తంగా విజయ వంటనూనె

## - డిమాండ్ కనుగుణంగా ఉత్పత్తి - త్వరగా పనులు పూర్తి చేయాలి: చైర్మన్ జంగా రాఘవరెడ్డి


ఆయిల్ మిల్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న చైర్మన్ జంగా రాఘవరెడ్డి

వ్యవసాయ యూనివర్సిటీ, జూలై 17: విజయ వంట నూనెలకు దేశ వ్యాప్తంగా గుర్తింపు లభిస్తోందని, అందుకు అనుగుణంగా ఉత్పత్తి పెంచేందుకు త్వరిత గతిన చర్యలు చేపట్టాలని, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. బుధవారం ఆయన రాజేంద్రనగర్ పరిధిలోని శివరాంపల్లిలో విజయ ఆయిల్ ఫిల్లింగ్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్యాకింగ్ విధానాన్ని, ఆయిల్ క్వాలిటీని పరిశీలించారు. నాణ్యతకు మారు పేరుగా నిలిచిన విజయ ఆయిల్‌కు ఉన్న డిమాండ్‌ను బట్టి, మెగా ప్లాంట్‌ను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. దిగుమతి ఆయిల్‌కు బదులుగా ఇక్కడి రైతులను మరింత ప్రోత్సహించి దిగుబడులు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. కేంద్రం సెస్ విధిస్తే మన రైతుల ఆయిల్ ఫామ్‌కు ధర పెరిగి రైతులకు లాభం చేకూరుతుందని అన్నారు. విజయ సన్‌ఫ్లవర్, వేరుశనగ నూనె, రైస్ గ్రాన్ ఆయిల్, ఫామాయిల్, కొబ్బరినూనె, దీపపు నూనె లాంటి విజయ ఉత్పత్తులను ప్రజలు ఆదరిస్తున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో జీఎం సుధాకర్‌రెడ్డి, మేనేజర్ తిరుమలేశ్వర్‌రెడ్డి, ఫిల్లింగ్ స్టేషన్ మేనేజర్ కె.వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## ఎయిర్‌పోర్టుకాలనీ సమస్యలు పరిష్కరించాలి


సచివాలయంలో ఇచ్చిన వినతి పత్రాన్ని చూపుతున్న ప్రవీణ్

శంషాబాద్ రూరల్, జూలై 17: సమస్యలు పరిష్కారించాలని కోరుతూ బుధవారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎయిర్‌పోర్టుకాలనీకి చెందిన ప్రవీణ్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వినతి పత్రం అందజేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో రూ.3లక్షల సామర్థ్యం గల వాటర్ ట్యాంకు శిథిలావస్థకు చేరిందన్నారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పాటు ప్రభుత్వ పాఠశాలలో మూత్రశాల ఒక్కటే ఉండడంతో విద్యార్థుల ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్ల చెప్పారు. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరిన్నట్లు చెప్పారు. దీంతో స్పందించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంబంధిత అధికారులకు ఆదేశిస్తానని హామీ ఇచ్చిన్నట్లు వివరించారు.

# అడ్‌హక్ కమిటీ ఆధ్వర్యంలోనే వేడుకలు


ఉత్సవ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, సింగరి రాజ్‌కుమార్ తదితరులు

ఖైరతాబాద్, జూలై 17: ఖైరతాబాద్ గణేశుడి నవరాత్రోత్సవాల 70 ఏండ్ల చరిత్రలో ఈ ఏడాది అడ్‌హక్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఖైరతాబాద్ ఉత్సవ కమిటీ, నూతన కమిటీల మధ్య బుధవారం వాగ్వాదం జరిగింది. అయితే ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ జోక్యంతో ఇరువర్గాలతో కలిపి అడ్‌హక్ కమిటీ వేశారు. ఆ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించాలని నిర్ణయించడంతో శాంతించారు. కాగా వేడుకల నిర్వహణ తొలిసారిగా అడ్‌హక్ కమిటీ ఆధ్వర్యంలో జరగనుంది. చైర్మన్ సింగరి రాజ్‌కుమార్ నేతృత్వంలో 100 మంది సభ్యులతో కమిటీ పనిచేస్తుందని ఎమ్మెల్యే దానం పేర్కొన్నారు. కొందరు ఇతర ఆలయాల కమిటీ బాధ్యులు సైతం ఈ కమిటీలో భాగస్వామ్యం కావాలని కోరుతున్నారని, అది సాధ్యం కాదని దివంగత సింగరి సుదర్శన్ కుమార్తె, ఉత్సవ కమిటీ సభ్యురాలు వీణా మాధురి ప్రశ్నించారు. గతంలో మాదిరిగానే స్థానిక బస్తీవాసుల భాగస్వామ్యంతో వేడుకలు నిర్వహించేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. ఇదిలా ఉండగా 1954 నుంచి సింగరి కుటుంబ సభ్యులు వారసత్వంగా 69 ఏండ్ల పాటు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బస్తీవాసుల భాగస్వామ్యంతో వేడుకలు నిర్వహించేవారు.

### ఉత్సవాలు మేమే నిర్వహిస్తాం: సింగరి రాజ్ కుమార్, ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ కమిటీ చైర్మన్

వారసత్వంగా 69 ఏండ్ల నుంచి ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ కమిటీ తరఫున నవరాత్రోత్సవాలు నిర్వహిస్తున్నామని, ప్రతి ఏడాది స్థానికుల భాగస్వామ్యంతోనే వేడుకలను నిర్వహించామని కమిటీ చైర్మన్ సింగరి రాజ్‌కుమార్ తెలిపారు. తమ నాయకత్వంలో నిరభ్యంతరంగా సభ్యులు వేడుకల్లో భాగస్వామ్యం వహించవచ్చని అన్నారు. రాబోయే 100 ఏండ్లు తమ కుటుంబమే ఈ క్రతువును నిర్వహిస్తుందన్నారు. అంతేకాకుండా కమిటీ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నామని తెలిపారు. వేలాది మంది విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇచ్చామని పేర్కొన్నారు.

# కేంద్రంపై పోరాటం చేస్తాం

కాచిగూడ : బీసీల హక్కుల సాధనకు కేంద్ర ప్రభుత్వంపై ఐక్యంగా పోరాడినప్పుడే విజయం సాధిస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం పిలుపునిచ్చారు. బుధవారం కాచిగూడలో విలేకరులతో మాట్లాడుతూ.. కులగణన చేయకపోతే బీసీల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఏడు రాష్ట్రాలు అసెంబ్లీలో తీర్మాణం చేశాయని, ప్రధాని బీసీగా ఉండి బీసీలకే అన్యాయం చేస్తున్నాడని ఆరోపించారు. ఎంపీ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో పార్లమెంట్ ముట్టడి చేపడుతామన్నారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి అసెంబ్లీ, చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ ఉద్యమ కళాకారుడు నరేశ్ మృతి

ఖైరతాబాద్, జూలై 17: తెలంగాణ ఉద్యమ కళాకారుడు వేముల నరేశ్ మృతి చెందారు. కొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న నరేశ్‌ను కుటుంబ సభ్యులు నిమ్స్ దవాఖానలో చేర్పించారు. చికిత్స అందిస్తుండగా, బుధవారం మృతి చెందాడు. 2003-04లో నల్గొండ జిల్లా దేవరకొండలోని రాచకొండ ప్రాంతంలో యూరేనియం తవ్వకాలను నిరసిస్తూ చేపట్టిన పాదయాత్రయలో ఆయన తెరపైకి వచ్చారు. నరేశ్ మృతి పట్ల ఆయన కుటుంబ సభ్యులకు అభిమానులు, కళాకారులు సంపతాఆన్ని తెలిపారు.

## క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి కృషి

బొల్లారం,జూలై 17:క్రిస్టియన్ డెమోక్రటిక్ మూమెంట్ ఆధ్వర్యంలో బుధవారం తిరుమలగిరి గ్యారీసన్ వెస్లీ చర్చిలో సెయింట్ థామస్ సంస్మరణ సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, డాక్టర్ జాన్ క్రిస్టోపర్, వీర రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ దీపక్ జాన్ మాట్లాడుతూ.. విద్య, ఉపాధి కల్పన పరంగా మైనార్టీ కార్పొరేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారికి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్యారీసన్ వెస్లీ చర్చి ప్రెస్బిటర్ ఇన్‌చార్జీ పాస్టర్ రాజేశ్వర్ సాల్మన్, పురుషోత్తం, చార్లెస్ ఏబేలు, సుదేష్, బెనర్జీ బాబు తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The General public is hereby informed that my client M/s. Rama wire industries Rep. by its partner Sri Ratik Agarwal S/o. Sri Rajendra Agarwal has entered into an Agreement of Sale to purchase all that Plot No.A-20 (APIE Code No.1080F) admeasuring 4,427.42 Sq.Yards, along with building constructed thereon situated at Assisted Private Industrial Estate, Balanagar, Medchal-Malkajgiri District, Telangana, bounded by, North: M/s. Veljan Hydrair Pvt. Ltd., South: M/s. Sundershila Pvt. Ltd., East: M/s. AP Pencil Factory, West: Road, from its owners M/s. Tools India Corporation Industries Private Limited, C. Hemalata W/o. Dr. C. Radha Krishna and Sri C. Sridhar S/o Sri Dr. C. Radha.Krishna. If any person(s) have any claim, right, title or interest over the above said property they shall contact the undersigned with all relevant documents within (7) days from the date of this notice or else my client will proceed to complete the registration of sale deed and thereafter any objection or claim whatsoever in nature shall not be entertained and deemed as waived off.

**M/s. Shyam Sunder Agarwal & Sukhraj**
Advocate
H.No.12-1-274, Asif Nagar,
Kummarwadi, Hyderabad.
Cell No.9177019888